www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 38 | శనివారం | 21 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## జైల్లు నయం...






## విమానాన్ని ఢీకొట్టిన పక్షి

### - తిరుగు ప్రయాణం రద్దు


తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఎయిర్ ఇండియా విమానాలు వరుస కష్టాలను ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. ఢిల్లీ నుంచి పుణెకు శుక్రవారం ఉదయం బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానాన్ని పక్షి ఢీకొట్టడంతో తిరుగు ప్రయాణాన్ని రద్దు చేశారు. విమానం సురక్షితంగా పుణెలో ల్యాండ్ అయిందని, సేఫ్టీ చెక్‌లో విమానాన్ని పక్షి ఢీకొట్టినట్టు గుర్తించామని ఎయిర్

2 లో..



## కోర్టుకు బాంబు బెదిరింపు

తొలిఅడుగు, హన్మకొండ, వరంగల్ జిల్లా న్యాయస్థానాలకు శుక్రవారం బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. గుర్తుతెలియని వ్యక్తి ఒకరు నేరుగా డయల్ 100కు ఫోన్ చేసి కోర్టు ప్రాంగణాల్లో బాంబులు అమర్చినట్లు చెప్పడంతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే కోర్టు సిబ్బంది ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేశారు. వెంటనే పోలీసులు అప్రమత్తమయ్యారు. బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి జిల్లా కోర్టుల ప్రాంగణాలకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ ఘటనతో కోర్టు కార్యకలాపాలకు కొంతసేపు అంతరాయం కలిగింది. న్యాయవాదులు, కోర్టు పనుల నిమిత్తం వచ్చిన వారు, కోర్టు సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. ఇటీవలి కాలంలో ఇలాంటి బాంబు బెదిరింపు కాల్ రావడం ఇది మూడోసారి కావడం గమనార్హం.



# కొండ VS కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

- కొండా దంపతులు పార్టీలో ఉంటే మేము ఉండలేం..
- కాంగ్రెస్‌లో ముదిరిన అంతర్యుద్ధం
- ఎమ్మెల్సీ కొండ మురళి వ్యవహారంపై పార్టీ ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.!

**పార్టీకి కొండా దంపతులు కావాలో.. అంకితాభావంతో పార్టీ కోసం కష్టపడుతున్న తాము కావాలో.. తేల్చుకోవాలంటూ నలుగురు ఎమ్మెల్యేలు అధిష్ఠానానికి సూటిగా స్పష్టంగా తమ వైఖరినివెల్లడించినట్లుగా తెలుస్తోంది.**

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో కొండా వర్సెస్ ఎమ్మెల్యేల రాజకీయ యుద్ధం మొదలైంది. కొండా మురళీ వ్యాఖ్యలపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి ఆగ్రహ జ్వాలలతో రగిలిపోతున్నారు. ఈమేరకు శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇంట్లో రహస్యంగా వీరంతా భేటీ అయ్యారు. కొండా మురళీధర్‌రావు, సురేఖలు తరుచూ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఎమ్మెల్యేల గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని, ఈ విషయంపై సీరియస్‌గా స్పందించకపోతే ప్రజల్లోకి, కాంగ్రెస్ క్యాడర్‌లోకి తప్పుడు

2 లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కొత్త విషయాలు



తొలిఅడుగు, హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజు రోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా మరో అంశం తెరపైకి వచ్చింది. 2023 నవంబర్‌లో ట్యాప్ చేసిన సమాచారం తప్ప.. మిగిలిన డేటాను మొత్తం ధ్వంసం చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. దీంతో 2023 నవంబర్‌లో ట్యాపింగ్‌కు గురైన నెంబర్లు ఉన్న వారిని మాత్రమే సిట్ అధికారులు విచారణకు పిలుస్తున్నారు. బాధితులుగా ఉన్న రాజకీయ నేతల వాంగ్మూలాలు నమోదు చేసి సాక్షిగా పెడుతున్నారు దర్యాప్తు అధికారులు. ఇదిలా ఉండగా..

2 లో..

# సీఎం చంద్రబాబుతో చర్చించేందుకు సిద్ధం

### - ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోం : రేవంత్‌రెడ్డి



తొలిఅడుగు, న్యూఢిల్లీ : గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాము ఎవరితో వివాదాలు కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల(జూన్) 23వ తేదీ తెలంగాణ కేబినెట్ సమావేశం జరుగుతుందని... ఈ భేటీలో చర్చించిన తర్వాత చంద్రబాబును చర్చలకు ఆహ్వానిస్తామని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణని ఏపీ మొదట ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించడమే తమ అభ్యంతరమని తెలిపారు. ఏపీ విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించుకునేందుకు అధికారులు, మంత్రుల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేశామని

2 లో..

## హైదరాబాద్‌లో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులు



- కార్డెన్ సెర్చ్‌లో వెలుగులోకి సంచలన విషయాలు!
- వీసాల గడువు పూర్తయిన కూడా ఉంటున్న విదేశీయులు

తొలిఅడుగు, హైదరాబాద్ : గత ఏప్రిల్ నెలలో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అయ్యాయి. దేశంలో ఇలాంటి అవాంచనీయ ఘటనలు మళ్లీ తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రద చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులపై గుర్తించి.. వారిని తిరిగి పంపించే అంశంపై దృష్టి పెట్టాయి. అందులో భాగంగానే శుక్రవారం హైదరాబాద్‌లోని టోలిచౌకి పీఎస్ పరిధిలో సౌత్ వెస్ట్ పోలీసులు కార్డెన్ సెర్చ్

2 లో..

## ఆటవిక పాలన నుంచి అభివృద్ధికి బాటలు వేశాం

### - ప్రజలే తన కుటుంబ సభ్యులు, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తా..



తొలిఅడుగు, డెస్క్ : బీహార్‌ను ఆటవిక రాజ్యంలోనినెట్టిన ఘనత కాంగ్రెస్, ఆర్జేడీలదేనని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ప్రజలే ఆటవిక పాలనకు చరమగీతం పాడారని, ఇప్పుడు ఎన్డీయే హయాంలో బీహార్ బలమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని అన్నారు. బీహార్‌లోని సివాన్‌లో శుక్రవారం నాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ, రాష్ట్రం దశాబ్దాలుగా పేదరికంలో మగ్గడానికి, కార్మికుల వలసలకు కాంగ్రెస్, ఆర్జేడీలే కారణమని అన్నారు. ఎన్డీయే హయాంలో సాధించిన

2 లో..



## నిజం ఒప్పుకున్న పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారతదేశం తర్వాత, ఇప్పుడు పాకిస్తాన్ కూడా రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ తీసుకురావడంలో అమెరికా పాత్రను ఖండించింది. పాకిస్తాన్ అభ్యర్థన మేరకు సౌదీ అరేబియా కాల్పుల విరమణ కోసం భారతదేశంతో మాట్లాడిందని పేర్కొంది. పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఒక పాకిస్తాన్ వార్తా ఛానెల్‌కు ఇచ్చిన ఇంట

2 లో..

# విమానాన్ని ఢీకొట్టిన పక్షి

**మొదటిపేజీ తరువాయి** ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. ఎయిరిండియా విమానం వెంటనే ఢిల్లీకి తిరిగి వెళ్లాల్సి ఉందని, అయితే పక్షి ఢీకొట్టడంతో రిటర్న్ ఫ్లైట్‌ను రద్దు చేశామని తెలిపింది. ప్రయాణికులకు బోర్డింగ్, రీఫండ్ ఏర్పాట్లు చేసినట్టు తెలిపింది. ప్రత్యామ్నాయ ఫ్లైట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొంది. కాగా, పలు అంతర్జాతీయ విమాన సర్వీసులతోపాటు దేశంలో నడిచే వివిధ విమాన సర్వీసులను సైతం రద్దు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా శుక్రవారంనాడు ప్రకటించింది. విమాన సర్వీసుల భద్రత తనిఖీలు, వాతవరణ పరిస్థితులు, ఆకాశ మార్గంలో విధించిన నిబంధనలు కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. రాబోయే కొద్ది వారాల్లో 15 శాతం అంతర్జాతీయ సర్వాసులను తగ్గించాలని నిర్ణయించినట్టు చెప్పింది. జూన్ 20 నుంచి జూలై ప్రథమార్ధం వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది.

# నిజం ఒప్పుకున్న పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి



**మొదటిపేజీ తరువాయి** ర్వ్యూలో సంచలన విషయాలు బయటపెట్టారు. పాకిస్తాన్‌లోని రెండు ప్రధాన వైమానిక స్థావరాలు, నూర్ ఖాన్ మరియు షోర్కోట్‌లపై భారతదేశం దాడి చేసిందని ఇషాక్ దార్ ఇంటర్వ్యూలో అంగీకరించాడు. మే 6-7 తేదీల మధ్య రాత్రి, పాకిస్తాన్ ఎదురుదాడికి సిద్ధమవుతున్నప్పుడు, భారతదేశం వైమానిక దాడి చేసి నూర్ ఖాన్-షోర్కోట్ వైమానిక స్థావరాన్ని దెబ్బతీసిందని ఆయన వెల్లడించారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ తీసుకురావడంలో సౌదీ అరేబియా చొరవను ఇషాక్ దార్ అంగీకరించారు. భారత దాడుల తర్వాత, సౌదీ అరేబియా యువరాజు భారతదేశంతో ఫోన్‌లో మాట్లాడాలని ప్రతిపాదించారని, ఆపై పాకిస్తాన్ సమ్మతి తర్వాత, సౌదీ అరేబియా భారతదేశంతో మాట్లాడిందని ఆయన అన్నారు. 'భారత దాడుల తర్వాత దాదాపు 45 నిమిషాల తర్వాత, సౌదీ అరేబియా యువరాజు ఫైసల్ ఫోన్‌లో మాట్లాడారు. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో మాట్లాడాలా అని యువరాజు అడిగారు. పాకిస్తాన్ ఆపడానికి సిద్ధంగా ఉంటే, భారతదేశం కూడా ఆపవచ్చు. దీనికి అవును అని చెప్పాను. కొంత సమయం తర్వాత యువరాజు మళ్ళీ ఫోన్ చేసి జైశంకర్‌తో అన్నీ చెప్పానని చెప్పాడు' అని ఇషాక్ దార్ అన్నారు. ఇషాక్ దార్ వాదనతో, భారత్-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను శాంతింపజేయడంలో సౌదీ అరేబియా ముఖ్యమైన పాత్ర పోషించిందని ఇప్పుడు స్పష్టమైంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కొత్త విషయాలు



**మొదటిపేజీ తరువాయి** తనను నియమించిన మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి ఆదేశాలతోనే పని చేశానని ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాగా.. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఐదో రోజు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు ప్రభాకర్ రావు. విచారణలో ప్రభాకర్ రావును ప్రశ్నిస్తూ ఆయన స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేస్తున్నారు. అయితే ప్రభాకర్ రావు విచారణకు ఏమాత్రం సహకరించడం లేదని సిట్ అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఐదు రోజులు.. గంటల పాటు విచారణ జరిపినప్పటికీ చాలా ప్రశ్నలకు తనకు తెలియదు, గుర్తు లేదనే సమాధానం ఇచ్చినట్లు సమాచారం. సుప్రీంకోర్టులో రిలీఫ్ ఉండడం వల్లనే సిట్ విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని పోలీసులు చెబుతున్నారు. దీంతో సుప్రీంకోర్టులో ఉన్న రిలీఫ్‌పై ఆగస్టు 4న కౌంటర్ దాఖలు చేయాలని సిట్ నిర్ణయించింది.

పోలీస్ ఆఫీసర్ కావడంతో సిట్ అడిగిన ప్రశ్నలకు ప్రభాకర్ రావు చాలా తెలివిగా సమాధానాలు చెపుతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అప్పటి ఇంటలిజెన్స్ చీఫ్‌గా ఉన్న అధికారి, ప్రిన్సిపల్ సెక్రెటరీలను కూడా సిట్ విచారణ జరిపి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. అప్పటి ప్రభుత్వ పెద్దలు ఎవరూ తనకు తెలియదని.. అప్పటి డీజీపీ ఆదేశిస్తేనే ఫోన్‌ట్యాప్ చేసినట్లు చెబుతున్నారు ప్రభాకర్ రావు. ఈ క్రమంలో మాజీ డీజీపీని కూడా త్వరలో విచారించి.. స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రణీత్ రావు హార్డ్ డిస్కులు ధ్వంసం చేయడంలో ప్రభాకర్ రావు పాత్ర ఉన్నట్లు ఆధారాలు సేకరించింది సిట్.

# కొండా Vs కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

సంకేతాలు వెళ్తాయని చర్చించుకున్నట్లు తెలిసింది. కొండా దంపతులపై పార్టీ కఠిన చర్యలు తీసుకోవాలని అధిష్ఠానాన్ని డిమాండ్ చేయాలని తీర్మానించు కున్నారు. ఈ విషయంపై టీసీసీసీ అధ్యక్షుడు మహేస్‌కుమార్ గౌడ్‌కు, సీఎం, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌కు లిఖిత పూర్వక వినతిపత్రం అందజేయడంతో పాటు ఏఐసీసీ నేతల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించు కున్నారు. కొండా దంపతులపై పార్టీపరమైన వేటువేయాలని ఎమ్మెల్యేలు పట్టుబడుతున్నట్లుగా సమాచారం. శుక్రవారం మధ్యాహ్నం ఎమ్మెల్యేల భేటీ నేపథ్యంలో టీసీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ భేటీలో పాల్గొన్న ఎమ్మెల్యేలకు స్వయంగా ఫోన్ చేసి వివరాలు తెలుసు కున్నట్లు సమాచారం. మీడియా ఎదుట తొందర పాటుగా ఏం మాట్లాడవద్దని సూచించినట్లు తెలుస్తోంది. పార్టీ అన్ని గమనిస్తూనే ఉంది. అధిష్ఠానం చర్యలకు అందరూ తలొగ్గాల్సి ఉంటుందని చెప్పినట్లుగా విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలా ఉండగా కొండా దంపతులు పార్టీలో ఉంటే తాము ఉండలేం అంటూ తేల్చిచెప్పినట్లుగా తెలుస్తోంది. అయితే ఇదే అంశంపై హైదరాబాద్లో స్పందించిన పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్.. ఎవరైనా పార్టీ లైన్‌లోన పనిచేయాలని, పార్టీకి విరుద్ధంగా పనిచేస్తే కఠిన చర్యలు తప్పవంటూ కూడా కొండా మురళీ వ్యాఖ్యలను ఉద్దేశించి ఆయన ప్రకటన చేయడం ఇప్పుడు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కొండా మురళీ వ్యాఖ్యలు, ఎమ్మెల్యేల ప్రతి స్పందననేపథ్యంలో పీసీసీ ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.

# ఆటవిక పాలన నుంచి అభివృద్ధికి బాటలు వేశాం

**మొదటిపేజీ తరువాయి** కీలక విజయాలను ప్రధాని ప్రస్తావిస్తూ, 55,000 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేశామని, 1.5 కోట్ల ఇళ్లకు విద్యుత్ ఇచ్చామని, 26 కోట్ల మందికి పైపుల ద్వారా తాగునీటిని అందించామని చెప్పారు. బీహార్‌ను ఆటవిక రాజ్యంగా మార్చిన వారు తమ తప్పిదాలను పునరావృతం చేయాలనుకుంటున్నారని, మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. పేదలకు మరో మూడు కోట్ల ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రధాని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ప్రజలే తన కుటుంబ సభ్యులనీ, కుటుంబంలోని ఏ ఒక్కరూ కడగండ్లపాలు కాకుండా చూస్తామని, వారి కోసం రేయింబవళ్లూ శ్రమిస్తామని,



తమ కల నిజమయ్యేంత వరకూ విశ్రాంతి తీసుకునేది లేదని చెప్పారు. బీహార్ స్వాతంత్ర్య సమరయోధుల గడ్డ అని ప్రశంసించారు. భారతదేశం గ్లోబల్ పవర్‌గా ఎదగడంలో బీహార్ కీలక భూమిక వహిస్తోందని చెప్పారు. భారతదేశం శీఘ్రగతిన పురోగమిస్తుండటంపై ప్రపంచ దేశాలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నాయని, త్వరలోనే ప్రపంచలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలువనుందని వారు బలంగా నమ్ముతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పలు హౌసింగ్, వాటర్, రైల్, పవర్, మ్యాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ (పీఎంఏవై-యూ) కింద 6,600 మంది లబ్ధిదారులకు తాళం చెవులు అందజేశారు. పీఎంఏవై-యూ లబ్ధిదారులకు తొలి విడత ఇన్‌స్టాల్‌మెంట్‌గా రూ.536 కోట్లు విడుదల చేశారు. మర్హౌరా ప్లాంట్‌లో తయారైన లోకోమోటివ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులు

**మొదటిపేజీ తరువాయి**

నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో ఈ కార్డెన్ సర్చ్‌తో పాటు కమ్యూనిటీ కాంటాక్ట్‌ను నిర్వహించగా వీసాల గడువు పూర్తయిన తర్వాత కూడా ఉంటున్నటువంటి విదేశీయులను గుర్తించారు. సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు ఈ కార్డెన్ సెర్చ్‌ను నిర్వహించారు. ఈ తనిఖీల్లో 18 మంది విదేశీయులు వీసాలు గడువు పూర్తయినా కూడా ఇండియాలోనే ఉన్నట్లు గుర్తించారు. వీరు మెడికల్ ఎమర్జెన్సీ, స్టూడెంట్ వీసాల మీద 2023లో ఇండియాకు వచ్చిన వీరు వీసాల గడువు పూర్తైనా తిరిగి తమ దేశాలకు వెళ్లకుండా ఇక్కడే స్థిరపడి జీవనం సాగిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. వీరందరూ కెన్యా, నైజీరియా, ఈటోపియా, సోమాలియా దేశాలకు చెందిన వారిగా పోలీసులు తెలిపారు. వీరితోపాటు, సరైన పత్రాలు లేని 32 వాహనాలను, మద్యం బాటిల్స్‌ను పోలీసులు సీజ్ చేశారు. అయితే గతంలో నైజీరియా నుంచి స్టూడెంట్ వీసా మీద



ఇండియాకు వచ్చిన కొందరు విదేశీ యువకులు ఇదే కాలనీలో ఉంటూ వీసా గడువు పూర్తైన వెళ్లకుండా.. ఇక్కడ ఇల్లీగల్ యాక్టివిటీస్‌కు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలోనే అలాంటి వారు ఎవరైనా మళ్లీ ఇక్కడ ఉన్నారేమోననే అనుమానంతో పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు.

# సీఎం చంద్రబాబుతో చర్చించేందుకు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి** వివరించారు. ఢిల్లీలో ఇవాళ(శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఎవరితోనూ తాము వివాదం కోరుకోవడం లేదని.. ఎవరికోసమో తెలంగాణ హక్కులు వదులుకోమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణాజిల్లాలో 500 టీఎంసీలకు బ్లాంకెట్ ఎన్ఓసీకి తాను అడిగినందుకు మాజీ మంత్రి హరీష్‌రావు తప్పుపడుతున్నారని.. ఆయన వాదనలో పస లేదని చెప్పారు. 2023లో కేంద్రానికి హరీష్‌రావు రాసిన లేఖలో కేవలం 405 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు అడిగారని గుర్తుచేశారు. తెలంగాణలో తమ ప్రాజెక్టులు పూర్తయి, పూర్తిస్థాయిలో నీటిని వినియోగించుకున్న తర్వాతే ఆంధ్రప్రదేశ్ వారి ప్రాజెక్టుల గురించి ఆలోచించాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. కృష్ణా, గోదావరి జలాల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసిందని మండిపడ్డారు. గతంలో ఏపీకి అన్ని హక్కులు రాసిచ్చారని ఆరోపించారు.



రాయలసీమను రత్నాలసీమ చేస్తానని మాజీ సీఎం కేసీఆర్ అన్నారని చెప్పుకొచ్చారు. గోదావరి జలాలను ఏపీ ఉపయోగించుకుంటే తప్పేంటని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 50 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించారని చెప్పారు. ఈ ఏడాదిలో తెలంగాణలో పండిన అత్యధిక పంటలకు కాళేశ్వరం నీళ్లకు సంబంధం లేదని తేల్చిచెప్పారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ హక్కులను ఏపీకి రాసిచింది కేసీఆర్, హరీష్‌రావులే అని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. జలవివాదాలు పెట్టుకోవడం తమ విధానం కాదని స్పష్టం చేశారు. చర్చలతోనే సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. జూలై 6, 7 తేదీల్లో మరోసారి ఢిల్లీలో పర్యటిస్తామని తెలిపారు. తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆర్, హరీష్‌రావే అని ఆరోపించారు. అధికారం కోల్పోయిన అసహనంలో హరీష్‌రావు ఉన్నారని విమర్శించారు. తాను కేంద్రమంత్రులను కలిసే ఒకరోజు ముందే కిషన్‌రెడ్డి కలిశారని చెప్పారు. కేటీఆర్‌కు కిషన్‌రెడ్డి లైజనింగ్ అధికారిగా పనిచేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎంలా మారిందని మోదీ, అమిత్‌షా అన్నారని గుర్తుచేశారు. కేబినెట్ నిర్ణయం తర్వాతే కాళేశ్వరం కట్టారని ఎంపీ ఈటల రాజేందర్ చెబుతున్నారని అన్నారు. ఏది నిజమో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# నేడు గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ

నాగర్ కర్నూల్ జిల్లా తొలిఅడుగు : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ, పలు గురుకుల పాఠశాలలను సందర్శించారు, అంతేకాకుండా విద్యార్థుల సలహా సూచనల గురించి తెలుసుకొని వారి యొక్క బంగారు భవిష్యత్తును ఏ విధంగా పైకి రావాలని ఎలా ఎదగాలి ఏ విధంగా సమయపాలన పాటించాలి, విద్యార్థులలో కళా నైపుణ్యాన్ని గురించి వివరించి విద్యార్థులకు మంచి సబ్జెక్టును తెలియజెసి విద్యార్థులలో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపడం జరిగింది.



# జైళ్లు నయం...




- ఒత్తిడి చదువులతో సతమతం అవుతున్న యువత
- ప్రభుత్వాలకు బుద్ధి రావడం లేదు
- విద్యార్థుల ప్రాణాలతో చలగాటం
- అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న చర్యలు ఎందుకు తీసుకోరు...?
- ప్రభుత్వంపై జాతీయ ఎస్టీ కమిషన్ ఆగ్రహం
- శ్రీ చైతన్య కళాశాల తనిఖీ
- విద్యార్థులను బలిగొంటున్నారని ఆవేదన
- లక్షల కోట్ల ధనము వసూళ్లు

మాదాపూర్ తొలిఅడుగు : కార్పోరేట్ కళాశాలల కంటే జైళ్లు నయమని జాతీయ ఎస్టీ కమిషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మాదాపూర్ లోని శ్రీ చైతన్య కళాశాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కార్పోరేట్ కళాశాలలు అయిన శ్రీ చైతన్య, నారాయణ కంటే జైళ్లు నయమని అన్నారు. జైళ్లు వందల ఎకరాల్లో విశాలంగా ఉంటాయన్నారు. అటువంటిది ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులను బందిస్తున్నారన్నారు. జైలు కంటే హీనంగా పరిస్థితి ఉందన్నారు. ఇరుకు గదులతో కనీస మౌళిక వసతులు సరిగా లేకున్నా కళాశాలలను కొనసాగిస్తూ యదేచ్ఛగా సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. కాగా మాదాపూర్ లోని శ్రీ చైతన్య కళాశాల 600ల గజాలలో ఆరు అంతస్తుల్లో ఉందన్నారు. పైన హాస్టల్ గదులు, కింద తరగతి గదులు ఉన్నాయని ఒక్కో గదిలో 70 మందికిపైగా విద్యార్థులను ఉంచి బోధన చేస్తున్నారన్నారు. అలాగే హాస్టల్ గదుల్లో ఒక్కో గదిలో ఆరుగురి చొప్పున ఉంచుతున్నారన్నారు. అలాగే విద్యార్థులకు కనీస సదుపాయాలు లేవన్నారు. విద్యార్థులే ఒకటో అంతస్తు నుంచి ఆరో అంతస్తు వరకు నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. అలాగే బాత్ రూంలలో కూడా సరిగా నీరు రావడం లేదన్నారు. అంతటి మొద్దు నిద్రలో యాజమాన్యం ఉందన్నారు. అలాగే సరైన నాణ్యమైన భోజనం అందించడం లేదని తమ పరిశీలనలో తేలిందన్నారు. ర్యాంకుల కోసం విద్యార్థులను తీవ్రమై మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. ఉదయం చెప్పిన పాఠాలకు సాయంత్రం పరీక్షలు పెడుతూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. వేసవిలోనూ తరగతులు నిర్వహిస్తూ మర యంత్రాలుగా చూస్తున్నారన్నారు. అందుకే ఒత్తిళ్లు తట్టుకోలేక నారాయణ, శ్రీ చైతన్య కు చెందిన విద్యార్థులు పదుల సంఖ్యలో బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. రేపటి భవిష్యత్తు ను తీర్చిదిద్దే యువతకు ఇది శిక్షలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ధనార్జనే ధ్యేయంగా ఆయా సంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. విద్యార్థుల మానసిక పరిస్థితిని పట్టించుకోకుండా వారి స్వేచ్ఛను దెబ్బతీస్తున్నాయన్నారు.

**– ఒత్తిడి చదువుతో సతమతమవుతున్న యువత**

ఒత్తిడితో కూడిన చదువుల వల్ల యువత సతమతమవుతున్నారన్నారు. కావాలని బలవంతంగా వారిపై విద్యను రుద్దడం వల్ల తట్టుకోలేక పోతున్నారన్నారు. గతంలో తమకు అనేక సార్లు ఈ విషయాలపై ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందులో భాగంగా దేశ వ్యాప్తంగా పర్యటిస్తున్నట్లు తెలిపారు. కాగా శ్రీ చైతన్య కళాశాలలకు కేవలం రెండింటికి అనుమతులు తీసుకొని మిగతా ,30 బ్రాంచీలకు అనుమతులు లేవని తెలిపారు. అయితే మద్యతరగతి వారిని లక్ష్యంగా చేసుకొని లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. ఇంటర్మీడియట్ కు నిబందనల మేరకు 18 వేల వరకు ఫీజులు ఉండాల్సి ఉంటే ఒక్కో విద్యార్థిపై 3 లక్షల వరకు వసూలు చేస్తున్నారన్నారు. అంతటి విద్యా దోపిడీకి పాల్పడడం సిగ్గు చేటన్నారు. విద్యా వ్యవస్థలో ఉన్న లోపాల వల్ల ఇటువంటి కార్పోరేట్ కళాశాలలు రెచ్చిపోతున్నాయని దీంతో అటు విద్యార్థులను, ఇటు తల్లిదండ్రులను దగా చేస్తున్నాయని మండిపడ్డారు.

**– ప్రభుత్వాలకు బుద్ధి రావడం లేదు...!**

రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తున్నాయని అర్థమవుతుందన్నారు. ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నా ప్రభుత్వాలకు బుద్ధి రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్యలు తీసుకొని కట్టడి చేయాల్సిన ప్రభుత్వం తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఇంకా తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి వద్దే హెూంశాఖ, సంక్షేమ శాఖ, విద్యాశాఖ లు ఉంచుకొని ఏం చేస్తున్నారని ఇలా నిర్లక్ష్యం చేయడానికేనా అంటూ ఆయన ప్రశ్నించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టడంలో ప్రభుత్వాలు కారణం అవుతున్నాయన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో సరైన మౌళిక వసతుల కోసం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ ఆదారంగా వచ్చిన వారు ఉద్యోగాలు సాధించిన వారు ప్రభుత్వ కళాశాలలో ఉన్నప్పటికీ అక్కడ కళాశాలల్లో కనీస మౌళిక వసతుల కోసం నిధులు మాత్రం కేటాయించకుండా ప్రభుత్వ కళాశాలలను నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. అనుమతులు లేకుండా ఇంత జరుగుతుంటే ఎందుకు ఊరుకుంటున్నారని ప్రశ్నించారు.

**– అనుమతులు లేని వాటిపై చర్యలు ఎందుకు తీసుకోరు...!**

శ్రీ చైతన్య కళాశాలకు అనుమతులు లేకుండా కొనసాగుతుంటే ఇక్కడి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో తమకు అర్థం కావడం లేదని కమీషన్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా విధానాన్ని పూర్తిగా తుంగలో తొక్కుతున్నారన్నారు. గతంలో డిల్లీలో ఓ ఐఏఎస్ అకాడమీ లో ఇలాగే ఇరుకు గదుల మద్యలో కొనసాగుతున్న దాంట్లో అగ్ని ప్రమాదం జరిగిందని ఆ సంఘటనను గుర్తు చేశారు. అప్పటి నుంచి జాతీయ స్థాయిలో తమకు స్పష్టమైన ఆదేశాలు ఉండడంతో దేశం అంతటా పర్యటిస్తున్నట్లు తెలిపారు. శ్రీ చైతన్య కళాశాలలో ఎటువంటి ఫైర్ సేఫ్టీ గానీ ఇతర సదుపాయాలు లేవని చెప్పారు. తమ పరిశీలనలో అనేక లోపాలు పరిశీలనకు వచ్చాయన్నారు. త్వరలోనే ఈ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. అయినప్పటికీ స్థానికంగా ఉన్న ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేయడం మంచిది కాదన్నారు. కాగా శ్రీ చైతన్య కళాశాలను తనిఖీ చేసిన అనంతరం ఆయన పరిస్థితులను అటు స్థానిక విద్యాశాఖ అదికారులను అడిగి తెలుసుకు న్నానని తెలిపారు. అయితే నారాయణ, శ్రీ చైతన్య కళాశాలలో పదుల సంఖ్యలో విద్యార్థులు మృతి చెందుతున్నారన్నారు. యాజమాన్యాల ఒత్తిడి కారణ మేనని పేర్కొన్నారు. సమగ్ర విచారణ అనంతరం నివేదికను ఉన్నతాధికారులు పంపనున్నట్లు తెలిపారు. ఇప్పటికీ విద్యా వ్యవస్థను చక్కదిద్దడంలో ప్రభుత్వాలు ఎందుకు విఫలం అవుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. శ్రీ చైతన్య కళాశాల తనిఖీ అనంతరం కమీషన్ సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ను బలిగొంటున్నారని .. ఎంతో గొప్ప భవిష్యత్తు ఉండే వారు చనిపోవడం బాధాకరమన్నారు. ఇంకా ఆయా కళాశాలలను క్షుణ్ణంగా పరిశీలిం చనున్నట్లు పేర్కొన్నారు.




# రైళ్లల్లో గొలుసు దొంగతనాలు.. ఇద్దరు నిందితులు అరెస్ట్

మారేడ్‌పల్లి, తొలిఅడుగు రైళ్లల్లో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి రూ. 2,98,000ల విలువ చేసే 29.8 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను రైల్వే డిఎస్పీ జావేద్, రైల్వే ఇన్‌స్పెక్టర్ సాయి ఈశ్వర్‌గౌడ్‌లు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ లోని మీర్జాపూర్ జిల్లాకు చెందిన అభయ్ రాజ్ సింగ్ (28) కూలీ, అదే ప్రాంతానికి చెందిన మిథిలేష్ గిరి (20) కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వీరిద్దరు స్నేహితులు కావడంతో నిత్యం మద్యం సేవించడం, జూదం, ధూమపానం చెడు అలవాట్లకు బానిసైయ్యారు. వీరికి వచ్చే డబ్బులు సరిపోకపోవడంతో%ా% దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడడంతో అభయ్ రాజ్ సింగ్ గతంలో జైలు జీవితం గడిపి బెయిల్‌పై వచ్చాడు. వచ్చిన తరువాత కూడ సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తన స్నేహితుడైన మిథిలేష్ గిరితో కలిసి సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలోని పలు రైళ్లలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. శుక్రవారం వీరిద్దరు రైల్వే స్టేషన్‌లో అనుమానస్పద స్థితిలో తిరుగుతుండగా రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన నేరాలను అంగీకరించారు. పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితులను పట్టుకోవడంలో చాకచాక్యంగా వ్యవహరించిన రైల్వే పోలీసు సిబ్బందిని రైల్వే డిఎస్పీ, ఇన్‌స్పెక్టర్ లు అభినంధించారు.




# 30కోట్ల విలువైన స్థలాన్ని కాపాడిన రెవెన్యూ అధికారులు

తొలిఅడుగు ,బంజారాహిల్స్, కోర్టు ఆదేశాలు ఉన్నాయని నమ్మిస్తూ.. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి వేసిన బ్లూషీట్లను షేక్‌పేట మండల రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. బంజారాహిల్స్ రోడ్ నెం 12లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ పక్కన షేక్‌పేట మండలం సర్వే నెంబర్ 403లోకి వచ్చే టీఎస్ నెంబర్ 5, బ్లాక్ హెచ్, వార్డు 10లో సుమారు 2వేల గజాల ఖాళీ ప్రభుత్వ స్థలం ఉంది. గతంలోనే రెవెన్యూ అధికారులు ఈ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కాగా ఈ స్థలం సర్వే నెంబర్ 129/104(ఓల్డ్)(403/53న్యూ)లోకి వస్తుందని, 1000 గజాల స్థలం తమదని, షేక్‌పేట రెవెన్యూ అధికారులు తమ స్థలంలో పనులు చేసుకోనివ్వడం లేదంటూ పవన్ కుమార్ అనే వ్యక్తి న్యాయస్థానాన్ని ఆశ్రయించి మధ్యంతర ఉత్తర్వులు పొందారు. ఈనెల 15న ఆదివారం కావడంతో భారీ ఎత్తున ప్రైవేటు వ్యక్తులతో వచ్చి స్థలం చుట్టూ బ్లూషీట్లు వేసుకున్నారు. స్థలంలో ఉన్న ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తీసి పక్కన పాతారు. ఈ వ్యవహారాన్ని నమస్తే తెలంగాణ పత్రికలో 'ఖరీదైన ప్రభుత్వ స్థలం ఆక్రమణ' పేరుతో సోమవారం కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే. ఆ కథనంపై స్పందించిన జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు సమగ్రమైన విచారణ చేయాలని ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన షేక్‌పేట మండల తహసీల్దార్ ప్రభుత్వ స్థలంగా రెవెన్యూ రికార్డుల్లో ఉన్న ప్రదేశంలోకి నాన్ ఎగ్జిస్టింగ్ సర్వే నెంబర్ 129/104(ఓల్డ్)(403/53న్యూ) పేరుతో వచ్చి వేసిన బ్లూషీట్లను తొలగించాలంటూ స్పీకింగ్ ఆర్డర్స్ జారీ చేశారు. దాంతో, శుక్రవారం ఉదయం షేక్‌పేట ఆర్ఐ అనిరుధ్, వీఆర్వో శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆర్ఐ భానుచందర్ ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో 1000 గజాల ప్రభుత్వ స్థలంలో వెలిసిన ఆక్రమణలను నేలమట్టం చేయడంతో పాటు ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ స్థలం ప్రభుత్వానిదే అని, ప్రైవేటు వ్యక్తులు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని షేక్‌పేట తహసీల్దార్ అనితా రెడ్డి తెలిపారు. ఈ స్థలం విలువ సుమారు రూ. 30కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.



# మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ కు ఘన నివాళులు

- జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం




తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 20 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి కిట్టుకూరు అడవి ప్రాంతంలో ఈనెల 18వ తేదీన తెల్లవారుజామున జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఆంధ్రప్రదేశ్ ఒడిస్సా ఏఓబి దండకరణ్యం ఇంచార్జ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతదేహం వారి స్వగ్రామం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి శుక్రవారం రోజున ఉదయం వారి నివాసానికి తీసుకురాగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరై మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు ఆంధ్రప్రదేశ్ ఒడిస్సా ఏఓబి దండకరణ్యం ఇంచార్జ్ గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ఊర్లలో భూస్వామ్య పెత్తందారుల దొరల ఆగడాలు భరించలేక పీడిత ప్రజల పడుతున్న ఇబ్బందులను భరించలేక 40 సంవత్సరాల క్రితం గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ అజ్ఞాతంలోకి వెళ్లి మావోయిస్టు పార్టీలో చేరారు దళ సభ్యుడు నుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించి కేంద్ర కమిటీ సభ్యుడి దాకా ఎదిగి ఎన్ కౌంటర్ లో మరణించారని వారి కుటుంబం మొత్తం పీడిత ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని




మావోయిస్టు పార్టీలోకి వెళ్లారని వారి పెద్దన్న గాజర్ల సారయ్య సుదీర్ఘకాలంగా మావోయిస్టు పార్టీలో పనిచేసి గతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందాడని వారి చిన్న తమ్ముడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు మావోయిస్టు పార్టీలో సుదీర్ఘకాలంగా పనిచేసి అనారోగ్యం కారణాలతో గత రెండు సంవత్సరాల క్రితం ప్రభుత్వానికి లొంగిపోయినారు ప్రస్తుతం గాజర్ల అశోక్ అలియాస్ ఐతు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగారనే పేరుతో అడవులలో ఉన్న కనిజ సంబదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి ఎందుకే మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న ఆదివాసి గిరిజన దళిత బలహీన వర్గాల బిడ్డలను పీడత ప్రజల హక్కుల కోసం పనిచేస్తున్న మావోయిస్టులను బూటకపు ఎన్ కౌంటర్ ల పేరుతో చిత్రహింసలు పెట్టి పిట్టల లాగా కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు తమ సిద్ధమని ప్రకటించినప్పటికీ కూడా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పీడద ప్రజల కోసం పోరాటం చేసి ఎన్ కౌంటర్ లలో మరణించిన మావోయిస్టుల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి ఆశయాలు వృధా కావని అన్నారు..

## హుజురాబాద్ కు ఏటీసి సెంటర్ మంజూరు..

- విద్యా వ్యవస్థలో సరికొత్త అధ్యయనం.
- ఫలించిన ప్రణవ్ కృషి.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృత్ఞతలు తెలిపిన ప్రణవ్.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Labour Employment Training & Factories Department - Establishment of 46 Advanced Technology Centers (ATCs) in various Assembly Constituencies in collaboration with the TATA Technologies Ltd – Administrative Sanction – Accorded - Orders - Issued.

LABOUR EMPLOYMENT TRAINING AND FACTORIES (Emp-Vig) DEPARTMENT

G.O.Ms.No.8 — Dated.18.06.2025

Read the following:-

1. G.O.Ms.Nos.2&3, LET&F (Emp-Vig) Dept., dt.08.03.2024.
2. G.O.Ms.No.16, LET&F (Emp-Vig) Dept., dt.14.10.2024.
3. G.O.Ms.No.4, LET&F (Emp-Vig) Dept., dt.22.03.2025.
4. G.O.Ms.No.1, LET&F (Emp-Vig) Dept., dt.04.02.2025.
5. G.O.Ms.No.20, LET&F (Emp-Vig) Dept., dt.18.11.2024.
6. From the CET, Hyd., Lr.No.T-Cell/861/2024, dt.12.12.2024.
7. From the District Collector, Sangareddy letter dt.19.12.2024.
8. From the CET, Hyd., Lr.No.T-Cell/861/2024, dt.21.03.2025.
9. From the CET, Hyd., Lr.No.T-Cell/861/2025, dt.17.06.2025, along with TTL letter dt.17.06.2025.

******

ORDER:

In the reference 1st read above, Government has accorded administrative sanction for establishment of 65 Advanced Technology Centres (ATCs) in 65 existing Government ITIs for introducing skill courses of NCVT approved industry 4.0 trades for up skilling youth for higher employability in collaboration with M/s. TATA Technologies Limited (TTL).

2. Later, Government have sanctioned another four (4) ATCs at (i)Panjaguda(V), Ranga Reddy District (ii ) Hakeempet (V), Vikarabad District (iii) Rudrangi (V), Rajanna Siricilla District (iv) Mogiligidda (V), Rangareddy District, vide G.Os 2nd to 5th read above.

3. The Commissioner of Employment & Training, Hyderabad in his letters 6th to 8th read above, has submitted proposals for establishment of 42 new ATCs in various assembly constituencies, along with cost details consisting TTL share and State share and requested the Government for issue necessary orders in the matter. Further, the CET in his letter 9th read above has informed that, the TTL authorities have given consent vide their letter dt.17.06.2025 and agreed to support for setting up of 46 more ATCs with the same conditions as per MoU signed on 9th March 2024 for 65 Govt., ITIs.

4. Government after careful examination of the entire matter have decided for issue a consolidated single G.O. for establishment of 46 new Advanced Technology Centers (ATCs) in various Assembly constituencies (appended at Annexure) by subsuming the earlier issued G.Os sanctioning four (4) ATCs i.e Panjaguda, Rudrangi, Mogiligidda & Hakeempet, vide G.Os 2nd to 5th read above.

5. Accordingly, Government hereby accord administrative sanction for establishment of (46) new Advanced Technology Centers in various assembly constituencies mentioned in the annexure appended to this G.O., in collaboration with the TATA Technologies Ltd., by subsuming already issued GOs for the 4 ATCs vide references 2nd to 5th read above, at a total cost of Rs.2076.90 crores (TTL Share

(P.T.O)



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 20 : హుజురాబాద్ నియోజకవర్గానికి ప్రభుత్వం ఏటిసి(అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్) మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.తమ ప్రభుత్వం విద్యారంగంపై అధిక దృష్టి వహిస్తుందని,ఈ సెంటర్ మంజూరు కావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోనీ యువతీ,యువకులకు వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయడానికి,ఉద్యోగ కల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.గతంలో ఎన్నికల సమయంలో యువత భవిష్యత్ కు సంబంధించి దృష్టిసారిస్తానని నిరుద్యోగ యువతి,యువకులకు అండగా ఉంటానని అన్నారు.

## హుజురాబాద్ నుంచి ,భద్రకాళి ఆలయం స్వర్ణగిరి , యాదాద్రి యాత్రకు ప్రత్యేక బస్ సౌకర్యం




- హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 20 : యాదగిరిగుట్ట,స్వర్ణ గిరి మరియు భద్రకాళి ఆలయం హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఈనెల 27న కలదని హుజురాబాద్ డిపో నుండి ఉదయం 4:00 గంటలకు బయలుదేరి సాయంత్రం 5:00 గంటలకు హుజురాబాద్ కి చేరుకోబడును , ఇట్టి అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని హుజురాబాద్ డీఎం రవీంద్రనాథ్ తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సుకు చార్జి పెద్దలకు రూ.1000/-, పిల్లలకు రూ.600/- గా నిర్ణయించబడినదని, వాటర్ మరియు అల్పాహారం సౌకర్యం కలదు . అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈక్రింది ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు. 9959225924, 9704833971, 9247159535, 9441404841 కి ఆన్లైన్ రిజర్వేషన్ సౌకర్యం కుడా ఉన్నదని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎం సూచించారు.

## గజ్వేల్ ప్రాంతంలో ఈఎస్ఐ ఆస్పత్రి ఏర్పాటు చేయాలి

- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య
- కార్మిక శాఖ మాత్యులు గడ్డం వివేక్ గారికి వినతిపత్రం అందజేత

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 20 : సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ ప్రాంతంలో ఈ ఎస్ ఐ ఆస్పత్రిని, మరియు కార్యాలయమును ఏర్పాటు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలో పర్యటనకు వచ్చిన ఉపాధి మరియు కార్మిక శాఖ మాత్యులు గడ్డం వివేక్ గారికి సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ తరఫున వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో గజ్వేల్ నియోజకవర్గం లోని ములుగు మర్కుక్ వర్గల్ గజ్వేల్ మండలంతోపాటు జిల్లాలోని మున్సిపల్ కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులు 50 వేలకు పైగా ఈఎస్ఐ బీమా వ్యక్తులు ఉన్న ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు జమవుతున్న జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి మరియు కార్యాలయం లేవని అన్నారు. కార్మికులు తమ ఆరోగ్య అవసరాలకు ఈఎస్ఐ ఆసుపత్రి కి 100 నుండి 200 కి.మీ దూరం వెళ్లవలసి వస్తుందని అన్నారు ఈఎస్ఐ పథకం ద్వారా అనేక రకాల లబ్ధి ఉన్న స్థానికంగా ఆసుపత్రి మరియు కార్యాలయం లేకపోవడంతో



ఉపయోగించు కోలేని పరిస్థితి ఉందని అన్నారు. ప్రతినెల కార్మికుల వేతనం నుండి లక్షల రూపాయలు ఈఎస్ఐ కి జమవుతున్న కార్మికులు తమ అనారోగ్య సమస్యలకు మరలా ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి వేలాది రూపాయలకు డబ్బులు ఖర్చు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, ప్రవీణ్, బాబురావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం , రైతుల పక్షపాతి “మద్దుల ప్రశాంత్”

- సొంత ఖర్చుతో మొరం పోయించి దారి ఏర్పాటు..
- వాన కాలంలో అన్నదాతకు ఇబ్బంది కాకుండా చొరవ.
- .- తమ పొలాలకు ఎరువులు, ఇతర సామగ్రి తీసుకెళ్లేందుకు దారి సుగమం..



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 20 : ప్రస్తుత మార్కెట్ మాయాజాలంలో అందరికంటే ఎక్కువ రైతు ఇబ్బందుల పాలవుతున్నాడని అందరికీ తెలుసు. అన్నదాతకు అండగా ఉండాలని అందరూ అంటుంటారు కానీ, ఆచరణలో తాము చేయగలిగిన పని చేయదానికి మాత్రం వెనుకాడుతుంటారు. అయితే, ఓ యువ నేత మాత్రం కర్షకుడికి అండగా నిలిచేందుకు మాటల్లో చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపించే ప్రయత్నం చేశారు.,వీణవంక మండలం లస్మక్క పల్లి గ్రామ నేత మద్దుల ప్రశాంత్..వీణవంక మండల పరిధిలోని లస్మక్క పల్లి గ్రామం నుండి మామిడి తోటకు వెళ్లే రహదారి తో పాటు ఆ మార్గంలో ఉన్న పొలాలకు ప్రతినిత్యం రైతులు వెళు తూ ఉంటారు. ఈ వర్షాకాలంలో ఆ రహదారి బురద మయంగా మారి ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడతాయని.. ముందు చూపుతో ప్రశాంత్ తన సొంత ఖర్చులతో దాదాపు 150ట్రిప్పుల మొరం పోయించి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తన వంతు సహాయంగా రహదారి ఏర్పాటు చేయాలని సంకల్పంతో.. ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులు ప్రశాంత్ సేవా దృక్పథాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు దాసరపు లక్ష్మణ్ వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, కోమల్ రెడ్డి, సంపత్, రాజిరెడ్డి, కుమార్ కొండల్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు. కాగా, “ఉన్న ఊరుకి సేవ చేస్తే.. కన్నతల్లికి సేవ చేసినట్టుగా భావించాలని, యువ నాయకుడు ప్రశాంత్ పటేల్ తన శక్తి మేరకు.. గ్రామ సర్వతోముఖాభివృద్ధికి తనవంతు ప్రయత్నము ఎల్లవేళలా చేస్తుండడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్, అలాగే కొమ్మిడి రాకేష్ రెడ్డి సహాయ సహకారాలు.. అండదండలతో.. ప్రజాసేవలో తాను మరింత ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా ప్రశాంత్ వెల్లడించారు.



## నిరుపేదలకు అండగా ప్రభుత్వ పథకాలు..



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 20 :ములుగు : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేదలందరికీ చేయూతను అందిస్తున్నాయని వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుతాడి శ్రీనివాస్, వాజిద్ పాషా అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్ లో జరిగిన కార్యక్రమంలో ములుగు గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల పథకానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సంపాదకీయం

స్వదేశీ నినాదం దేని కోసం?

"ఆత్మశుద్ధి లేని యాచారమదియేల? భాండశుద్ధి లేని పాకమేల? చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా? విశ్వదాభిరామ వినురవేమ". ఏనాడో వేమన చెప్పిన ఈ పద్య తాత్పర్యాన్ని పెడచెవిన పెట్టడమే కాదు, "ఆచరించనిదే ఆడంబర మదియేల, అనుసరిం చనిదే యట్టి ప్రచార మదియేల" అని చెప్పించుకునే స్థితిలో నేతల ప్రవర్తనలున్నవి. ఆపరేషన్ సింధూర్ అనంతరం ఇప్పుడు స్వదేశీ వస్తువుల వినియోగంపై నేతల పెద్దపెద్ద ప్రగల్భాల ప్రసంగాలు వినిపిస్తు న్నాయి. పాపం ఈ ప్రసంగాలు నిజమనుకుని సాధారణ ప్రజానీకం సోషల్ మీడియా ఆయుధాలతో విషప్రచారానికి గురవుతున్నారు. ఈ స్వదేశీ నినాదం వినిపించే నాయకులను అడగవలసిన అనేక ప్రశ్నలు ఉన్నవి. మొట్టమొదటిది, విదేశీ వస్తువులని మన దేశంలోకి ఆహ్వానిస్తున్నది ఎవరు? విదేశీ వస్తువులు మాకు కావాలి అని ఎక్కడైనా పోరాటాలు లేదా అభ్యర్థనలు ప్రజలనుండి జరిగాయా? వస్తు సేవలను వినియోగిస్తున్న వారందరూ స్వదేశానివి వద్దు విదేశీవి మాత్రమే కావాలని ఎక్కడైనా పట్టు బట్టారా? ఇట్లాంటి మౌలిక అంశాలను వదిలిపెట్టి "విదేశీ వస్తువులను బహిష్కరించండి, చివరికి చిన్న చిన్న వినాయకుల విగ్రహాలను కూడా విదేశాల్లో తయారు చేయబడిన వాటిని వినియోగిస్తున్నారు" అంటూ ప్రజలను ముద్దాయిలను చేసే ప్రసంగాలు అర్ధరహితమైనవి. చిన్న చిన్న వినాయక విగ్రహాలు కాదు 3300 కోట్ల రూపాయల ప్రాజెక్ట్‌గా చెప్పబడుతున్న సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని తయారు చేసింది కూడా విదేశీ సంస్థలేనన్న విషయం ప్రజలకు తెలియదనుకుంటే ఎలా? స్వదేశీ నినాదం కేవలం రాజకీయ లబ్ధి కోసం, ఓట్లు దండుకోవడం కోసం లేదా చైనాను పరోక్షంగా విమర్శించడం కోసం చేసే కుటిల ప్రయత్నాలే తప్ప చిత్తశుద్ధి ఎక్కడా లేదు. నూతన ఆర్థిక విధానాలకు బార్లా తలుపులు తెరిచి, విదేశీ సంస్థలు తమ ఇష్టానుసారం తమ వస్తువులను ప్రపంచ మంతా అమ్ముకోవచ్చని, భారతదేశం అందరికీ ఆహ్వానం పలుకుతున్నదని చెప్పినది ప్రభుత్వాలా లేక ప్రజలా? ఇప్పటికి కూడా ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డీఐ)దకి అర్రులు చాస్తూ ఆహ్వానిస్తున్నది ప్రజలా, ప్రభుత్వాలా? భారతదేశంలో తయారైన సి విటమిన్ ట్యాబ్లెట్లు కూడా అమెరికా హెచ్చరిస్తే ఇక్కడ అవసరాలను ఏమాత్రం అంచనా వేయకుండా అమెరికాకు ఎగుమతి చేసింది ప్రభుత్వాలా, ప్రజలా? ఈరోజు విదేశీ నిల్వలు దేశాల ఆర్థిక పటిష్టతకు ఆనవాళ్లుగా మారిపోయాయి. ఈవిదేశీ నిల్వల కోసం ఆరాటపడుతున్నది ప్రజలా ప్రభుత్వాలా? "డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్" అనుమతిలేనిదే విదేశీ వస్తువుల దిగుమతి జరుగుతుందా? "డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్" వారి అనుమతి లేనిదే విదేశీ వస్తువుల దిగుమతిపై నియమ నిబంధనలు రూపొందించ పడుతున్నాయా? వాటి నాణ్యతను అవసరాన్ని ధ్రువీకరిస్తున్నది ఈ డీజీఎఫ్‌టీ కదా? మారిన పరిస్థితుల్లో ఆన్‌లైన్ వ్యాపారాలు పెరగడం వల్ల "అంతర్జాతీయ ఆన్‌లైన్ సప్లింగ్ స్టోర్స్"ని ఏర్పాటు చేసింది భారతదేశ ప్రభుత్వమా లేక ప్రజలా? ఇలాంటి వ్యాపార అభివృద్ధి కోసం "ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్" స్థాపించింది మన ప్రభుత్వం కాదా! దీనికోసం"ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్" అనే సంస్థను ఏర్పాటుచేసింది మన ప్రభుత్వమేగా! వీటన్నిటినీ మించి కస్టమ్స్ డిపార్ట్మెంట్ ప్రభుత్వానికి రావాల్సిన నిధుల కోసం ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ వ్యవహారాలను చక్కబెట్టడం లేదా? ప్రభుత్వాలు అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాల్సిన దుస్థితి ఏర్పడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తమ దేశానికి ఎవరైనా, ఏవైనా వస్తువులను పంపించాలంటే అనేక షరతులు విధిస్తూ, టారిఫ్ పెంచుతూ గెంతులు వేస్తున్నాడు. వాటిని కాదనలేని స్థితిలో చాలా దేశాలతో పాటు భారత్ కూడా ఉన్నది. అనేక వస్తువులను దిగుమతి చేసుకోనిదే పూట గడిచే పరిస్థితి లేని పరస్పర ఆధారిత ఆర్థిక వ్యవస్థలుగా దేశాల పరిస్థితి ఉన్నది.

భారత దేశంనుంచి అనేక వస్తువుల మరియు సేవల ఎగుమతి మనం అనుమతించే దిగుమతులపై ఆధారపడి ఉన్నది. చమురు దిగుమతి చేసుకోనిదే దీపం వెలిగే పరిస్థితి లేదు. అది విదేశీ వస్తు కదా అని నిషేదించగలంమా? మేక్ ఇన్ ఇండియా పేరు మీద భారత వాయుసేనకు,మిలిటరీకి ఉపయోగపడే యుద్ధ సామాగ్రిని పదేళ్లలో మనం పెంచుకోవాలని పూనిన ప్రతిజ్ఞలన్నీ ఏమైనట్లు? తాజాగా కూడా రఫెల్ యుద్ధ విమానాల కోసం ఫ్రాన్సుకి దరఖాస్తు పెట్టుకోవాల్సి వచ్చింది? ఇలా చేయమని ప్రజలెవరైనా కోరుతున్నారా? పాలనుండి మొదలు బీఫ్ వరకు, గోధుమల నుండి మొదలు కాటన్ వరకు, పువ్వుల నుండి మొదలు చేపల వరకు అనేక ఆహారపదార్థాలను ఎగుమతి చేస్తున్నాం. అదే సందర్భంలో వ్యవసాయోత్పత్తులను ఉండి మొదలు కర్మాగారాలకు అవసరమయ్యే పారిశ్రామిక ఉత్పత్తులను దిగుమతి చేసు కోవాల్సిన పరిస్థితి కూడా ఉన్నది. సాంకేతికత పెరిగిన తర్వాత చేతివృత్తులు దాదాపు కనుమరుగైపోయాయి. ప్రతీ పనిముట్టు యాంత్రీకరణ ద్వారా తయారవుతుంది.ఆపిల్ కంపెనీ భారతదేశంలో తమ యూనిట్‌ను నెలకొల్పి ఐఫోన్‌లు తయారు చేస్తామని ముందుకు వస్తుంటే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బాహాటంగా వ్యతిరేకిస్తూ ఆపిల్ కంపెనీ యాజమాన్యాన్ని బెదిరిస్తున్నాడు. దీనిపై ఇక్కడి అధికారులు ఏ మాత్రం స్పందించక పోవడం దేనికి సంకేతం? అనేక కంపెనీలకు చైనా అమెరికాలు స్థావరంగా ఉన్నవి. అక్కడ పనిచేస్తున్న సాంకేతిక నిపుణులలో అత్యధిక శాతం భారత సంతతియే.

## ఆమనగల్ మండల కేంద్రంలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ :

- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్






తొలిఅడుగు, కల్వకుర్తి, జూన్ 20 : (అమనగల్ ) : అమనగల్ పట్టణం లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అనేక విధాలుగా ఉపయోగకరంగా ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆమనగల్లు పట్టణ సమీపంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అనురాధ పత్యా నాయక్, నాగిళ్ళ జగన్, వరికుప్పల గణేష్, బయ్యా దేవేందర్, రేపని శివ, శ్రీశైలం, పల్లె గిరి, వసుపుల రవి,కిషోర్ నాయక్ వరికుప్పల నిరంజన్, కాలే విక్రమ్, విమలమ్మ, లలితమ్మ, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

## పేదల జీవితాలలో... వెలుగు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి
- సన్న బియ్యం అందిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కింది
- సర్దార్ ఖాన్

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 20 : ప్రజాహితం కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తూ పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి కోరిక మేరకు గజ్వేల్ నియోజకవర్గానికి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి 3500 ఇండ్ల మంజూరు పత్రాలు అందించి ఆరు నెలల్లో పూర్తి చేసుకొని పండగ వాతావరణంలో గృహప్రవేశాలు చేయాలని కోరారు. ముఖ్యంగా పేదల అభ్యున్నతి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అర్హులైన ప్రతి పేదకు రేషన్ కార్డు అందజేస్తుండగా, రూ 500 బోనస్తో సన్న బియ్యం పంపిణీ చేపట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ హామీలు ఇవ్వడం తప్ప పేదలను ఆదుకున్న పాపాన పోలేదని, కనీసం నిర్మించిన ఇండ్లను సైతం కేటాయించలేని దుస్థితి నెలకొన్నట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇంటి నిర్మాణ నిమిత్తం రూ 5 లక్షలు మంజూరీ చేస్తూ సాహసోపేత నిర్ణయం తీసుకోగా, దివంగత ప్రధాని ఇందిరాగాంధీ 20 సూత్రాల పథకం అమలుతో కూడు, గూడు, గుడ్డ, వెట్టి చాకిరి విముక్తి, బ్యాంకుల జాతీయకరణ తదితర పథకాల అమలుతో పేదల సంక్షేమానికి కట్టుబడగా, ఆమె ఇచ్చిన స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని వర్గాల పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.





ముఖ్యంగా గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి చేతులు దులుపు కోగా, ఆర్థికంగా భారం పడుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసి నిరుద్యోగుల కండ్లల్లో సంతోషం చూస్తున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి రూ 2 లక్షల పంట రుణమాఫీ వంటి సాహసోపేత నిర్ణయం తీసుకోవడం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని వివరించారు.

## ప్రాఫిట్ షూ కంపెనీ వారి ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ప్రథమ ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం

తొలిఅడుగు, జనగాం, జూన్ 20 : జనగామ జిల్లా కేంద్రంలో ప్రాఫిట్ షూ కంపెనీ గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహంగా వారి తరపున సన్మానం చేస్తున్నారు ఈ సందర్భంగా జనగామ మరియు మండల స్థాయి పదో తరగతిలో ప్రథమ ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనగామ మండల విద్యాశాఖ అధికారి శంకర్ రెడ్డి మరియు జనగామ సబ్ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 600 మార్కులకు 575 , 565 సాధించిన అవధూత వీక్షితా మేడారం రుచిక లకు అభినందనలు తెలుపుతూ చదువులో పట్టు విడువకుండా మంచి స్థాయికి ఎదగాలని వారికి తెలిపారు అనంతరం వారికి కాలేజ్ బ్యాగ్ మరియు షూస్ బహూకరించి శాలువా కప్పి షీల్డ్ తో సన్మానించారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం లు జనగామ ప్రాఫిట్ షూ ఏరియా మేనేజర్ అంబాజీ బ్రాంచ్ మేనేజర్ మహేష్ వారి బృందం తదితరులు పాల్గొన్నారు.




## మార్కెట్లోకి వివో వై400 ప్రో 5జీ.. ప్రారంభ ధర రూ.24,999

తొలిఅడుగు, చైనాకి చెందిన స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన వివో తన వై సిరీస్‌లో సరికొత్త మోడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. మిడ్ రేంజ్ 5జీ స్మార్ట్ ఫోన్ అయిన వివో వై400 ప్రో ని శుక్రవారం భారత మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టంతో పనిచేసే ఈ ఫోన్ గతేడాది విడుదలైన వివో వై300 ప్రో స్మార్ట్ ఫోన్‌కు అడ్వాన్స్‌డ్ వర్షన్. 6.77 అంగుళాల డిస్‌ప్లే కలిగిన ఈ స్మార్ట్ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ప్రాసెసర్, ఆంగ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టం, 50 మెగాపిక్సెల్ డ్యూయల్ రియర్ కెమెరా, 32ఫ్రంట్ కెమెరా, 90 వాట్ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్, 5500 ఎంఏహెచ్ బ్యాటరీ వంటి ఆకర్షణీయమైన ఫీచర్లతో ఇది అందుబాటులోకి వచ్చింది. ఇందులో 3%ణ% కర్వ్‌డ్ డిస్‌ప్లే, ఆప్టికల్ ఫింగర్‌ప్రింట్ సెన్సార్, 5జీ నెట్‌వర్క్ సపోర్ట్, 65 డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్ వంటి ఫీచర్లు ఉన్నాయి. దీని ధర విషయానికొస్తే బేస్ వేరియంట్ అయిన 8 జీబీ ర్యామ్‌ం128 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ మోడల్ ధర రూ.24,999 కాగా, 8 జీబీ ర్యామ్‌ం256 జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ మోడల్ ధర రూ.26,999గా కంపెనీ నిర్ణయించింది. ఈ ఫోన్ జూన్ 27 నుంచి అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, వివో ఇండియా ఆన్‌లైన్ స్టోర్, ఆఫ్‌లైన్ స్టోర్లలో అందుబాటులో ఉంటుంది. ప్రీ బుకింగ్‌లు నేటి నుంచే ప్రారంభమవుతాయి. మిడ్ రేంజ్ 5జీ స్మార్ట్ ఫోన్ అయిన వివో వై400 ప్రో ఫెస్టివల్ గోల్డ్, ఫ్రీ స్టైల్ వైట్, నెబులా పర్పుల్ కలర్ వేరియంట్లలో లభిస్తుంది.



# అనుమతులు నిల్ కాలుష్యం ఫుల్..

- కాటేస్తున్న కాలుష్యం..
- అనుమతులు లేకుండా కెమికల్ కంపెనీ ఏర్పాటు..
- పరిశ్రమ వ్యర్థాలతో భూగర్భ జలాలు కలుషితం..
- దుర్వాసనతో నేరాళ్ల చెరువు సతమతం..





తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 20 : బ్యాటరీ ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న రసాయనలతో కూడిన లిక్విడ్ సమీప గ్రామ ప్రజలకు శాపంగా మారింది.పరిశ్రమ వ్యర్థాలతో నీరు, గాలి కలుషితమవుతోంది. దుర్వాసనతో ప్రజలు ఆందోళన చెందుతున్నా ఘటన రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలో నేరాళ్ల చెరువు గ్రామ సమీపంలో చోటు చేసుకుంది.. వివరాల్లోకి వెళితే నేరాళ్ల చెరువు గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా ఓ కెమికల్ పరిశ్రమ ఏర్పాటు చేశారు.నిత్యం కెమికల్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్యంతో సమీపంలో ఉన్న గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కెమికల్ పరిశ్రమ కాలుష్యంతో సమీపంలోని పలు గ్రామల ప్రజలు విలవిలలాడుతున్నారు. శివారు ప్రాంతంలో నెలకొల్పబడిన కెమికల్ పరిశ్రమ కేవలం ఒక కిలోమీటర్ దూరంలోనే ఈ గ్రామం ఉంది.. గ్రామంలో అధిక శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.కెమికల్ పరిశ్రమతో గ్రామంలో కాలుష్యంతో రోజురోజుకు పంజా విసురుతుంది.కంపెనీ నుంచి వెలబడుతున్న ప్రమాదకర రసాయన ధోని వాయు కాలుష్యం గ్రామాన్ని చుట్టూముట్టడంతో స్థానికులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.ఈ క్రమంలో గ్రామంలో చిన్నారు వృద్ధులు శ్వాసకోత వ్యాధులతో మృత్యుకు దగ్గరవుతున్నారు.వాయు కాలుష్యంతో పాటు జల కాలుష్యం అధికమై గ్రామంలో పరిశ్రమ చుట్టు పక్కల పంటలు సక్రమంగా పండడం లేదని రైతుల ఆరోపిస్తూరు.ఈ పరిస్థితుల్లో తమ జీవన మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని స్థానికులు తెలియజేస్తున్నారు. అంతేకాకుండా రోడ్డుపై వెళుతున్న వాహనాదారులు సైతం పరిశ్రమ నుంచి వస్తున్న వాయు కాలుష్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. అయినా కంపెనీ పెద్దలు మాత్రం పట్టించుకోవడం లేదు తమను కాపాడేది ఎవరంటూ స్థానికులు గ్రామంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని స్థానికులు సమయాతం అవుతున్నారు.ఇప్పటికైనా సంబంధించిన అధికారులు స్పందించి ఈ కంపెనీ యాజమాన్యం పై చర్యలు తీసుకొవాలని పరిసర గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

## రైతులు సంతోషంగా ఉండడం చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయి



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 20 : భూభారతి రెవెన్యూ సదస్సు చివరి రోజున తిమ్మారెడ్డి పల్లిలో స్థానిక తహసీల్దార్ %%. శ్యామ్ గారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ పాల్గొని రైతులతో మాట్లాడారు. రైతుల పాలిట గుది బండగా మారిన ధరణి స్థానంలో భూభారతి రావడం రైతులకు ఎంతో మేలు జరిగినట్టు అని విజయ్ కుమార్ అన్నారు. రైతులు సంతోషంగా ఉండటం చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయి అని ఆయన అన్నారు. తహసీల్దార్ శ్యామ్ గారు మాట్లాడుతూ ఇప్పటివరకు 728 అప్లికిషన్స్ రైతుల నుంచి వచ్చాయి అన్నారు. సాధ్యమైనంత వరకు రైతుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని తహసీల్దార్ శ్యామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయుసీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, స్థానిక నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఆకారం సరోజ శ్రీనివాస్, దుంపలపల్లి శ్రావణ్, తిమ్మారెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బ్రహ్మం, జాప్తినాచారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములు,వార్డ్ మెంబర్ నాగరాజు ఎన్ఎస్ యుఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి భాను, సంతోష్, కిషన్, మనోజ్ కుమార్ నాయకులు కార్యకర్తలు రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కోర్టుకి వచ్చిన జిల్లా ఉద్యమకారులు




తొలిఅడుగు, జనగామ, జూన్ 20 : జనగామ జిల్లా ఉద్యమ కేసులో గత కొన్ని సంవత్సరాలుగా తిరుగుతున్నప్పటికీ ఉద్యమ కేసులను తొలగించకుండా ఉద్యమకారులను కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు. ఈరోజు జిల్లా ఉద్యమ కేసుకి హాజరై ఎగ్జామినేషన్ చేయడం జరిగింది. తదుపరి వాయిదా ఈనెల 25వ తారీకు పిలవడం జరిగింది. కేసు అటెండ్ అయిన ఉద్యమ కారుల వారిలో ఆరుట్ల దశమంత్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, ఆకుల సతీష్, పెద్దోజు జగదీష్, శ్రీనివాస్ రెడ్డి, గుజ్జుల నారాయణ, గట్టు కృష్ణ మొదలగువారు అటెండ్ అవ్వడం జరిగింది.

## తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తుంచుకొని చదువుకోవాలి





తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 20 : """గౌరారం""" జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన గజ్వేల్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి వారి బృందం సభ్యులు అవగాహన కల్పించారు. విద్యార్థి దిశలో క్రమశిక్షణ చాలా ముఖ్యమని సూచించారు. అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ .. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఎవరన్నా అవహేళన చేసినట్లు మాట్లాడినా అసభ్యకరంగా మాట్లాడిన ఇలాంటి వేధింపులకు గురిచేసిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ చంద్రారెడ్డి, గజ్వేల్ షీటీమ్ బృందం మహిళా కానిస్టేబుళ్లు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.

## జిల్లెళ్ల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ:




తొలిఅడుగు, జూన్ 20 కల్వకుర్తి : కల్వకుర్తి మండలంలోని జిల్లెళ్ల గ్రామం నందు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. పేదల పెన్నిధి పేద ప్రజలను అన్ని విధాల ఆదుకుంటూ తన ట్రస్టు ద్వారా ఎన్నో సేవలను ప్రజలకు అందిస్తున్నారు పేద విద్యార్థులను చదివిస్తూ ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులను చేసింది అదేవిధంగా ఇల్లు లేని పేద ప్రజలకు ఇంటి నిర్మాణం కొరకు కావలసిన సామాగ్రిని అందించారు కల్వకుర్తి నియోజకవర్గం లో వైద్య సేవలు అందరి గ్రామాలలో నివసిస్తున్న పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారి కావలిసిన సేవలను అందిస్తున్నారు అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను అందించి అన్ని విధాల సహకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఎంపిటిసి శోభా శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు గుమ్మకొండ రాజు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా యూత్ నాయకులు ముత్యాల రమేష్, ముత్యాల నరేష్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్,గ్రామ పెద్దలు పాండు రంగా రెడ్డి,యాదయ్య, ఇదమయ్య,అంజయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రులు మహమూద్ అలీ, లక్ష్మారెడ్డి .



తొలిఅడుగు, జనగాం, జూన్ 20 : ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ని శుక్రవారం మాజీ మంత్రివర్యులు మహమూద్ అలీ, లక్ష్మారెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వాళ్ళు ఆకాంక్షించారు.


## కాళ్లు.. చేతులు తిమ్మిర్లు వస్తున్నాయా!



తొలిఅడుగు, సాధారణంగా కొన్ని సందర్భాలలో మనకి కాళ్లు చేతులు వంటివి తిమ్మిర్లు కనిపిస్తూ ఉంటాయి.. కొంచెం లేచి అటు ఇటు నడిస్తే సరిపోతుందని నడుస్తూ ఉంటారు.. అయితే ఇలా జరగడానికి ముఖ్య కారణం కండరాలలో రక్తప్రసారం జరగకుండా పోవడమే అన్నట్లుగా తెలుస్తోంది. కానీ ఇది ఎక్కువగా ఉంటే మాత్రం వైద్యులను సంప్రదించాల్సిందే అంటూ పలువురు నిపుణులు తెలియజేస్తున్నారు. ఇలాంటి తిమ్మిర్లు దాదాపుగా ప్రతి 10 మందిలో 6 మందికి వస్తూ ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. కొంతమందికి నిద్రిస్తున్న సమయంలో మరి కొంతమందికి కూర్చున్నప్పుడు ఇలా ఏదో ఒక పరిస్థితులలో వస్తుందని తెలుపుతున్నారు. రాత్రి సమయాలలో ఒకవేళ ఇలాంటి తిమ్మిర్లు వస్తే కచ్చితంగా అందుకు కారణం విటమిన్ దీ-12 లోపమేనట.. ఈ లోపం ఎక్కువగా పెరిగితే కాళ్ల నొప్పులు వస్తాయని తెలుపుతున్నారు వైద్యులు. బి12 అన్నా కూడా ఒక రకమైన బాక్టీరియానేట.. ఇది మన శరీరంలోను సాధారణంగా వృద్ధి చెందుతూ ఉంటుంది. దీనిలోపం తలెత్తినప్పుడే మోకాలు కూడా తరచూ నొప్పిస్తూ ఉంటాయి. ఒకవేళ బి12 విటమిన్ లోపించినట్లు అయితే రోజుకి రెండు గ్రాముల చొప్పున బి12 పోషకాలను తీసుకోవడం వల్ల శరీరం క్రమంగా బలపడుతుంది.ఒకవేళ ఈ లోపం ఎక్కువగా వస్తే రుచి వాసన వంటివి కోల్పోతారు. అలాగే రాబోయే రోజుల్లో జ్ఞాపకశక్తి కూడా కోల్పోయే అవకాశం ఉంటుంది. మాంసాహారంలో విటమిన్ బి12 పుష్కలంగా ఉంటుందట. ముఖ్యంగా మేక, గొర్రెలలో ఎక్కువ శాతం ఉంటుందని వైద్యులు తెలుపుతున్నారు.

## అకారణంగా కళ్ళ నుంచి పదే పదే నీరు వస్తుందా..

తొలిఅడుగు, కళ్ళు నీళ్ళు కారడం చాలా మందికి తరచుగా జరుగుతుంది. మాట్లాడుతున్నప్పుడు లేదా కూర్చున్నప్పుడు, అకస్మాత్తుగా కళ్ళ నుంచి ఎటువంటి కారణం లేకుండానే నీళ్ళు కారడం ప్రారంభిస్తాయి. ఇలా కళ్ళ నుంచి నీరు వస్తుంటే మిమ్మల్ని చూసేవారికి మీరు ఏడుస్తున్నారనిపిస్తుంది. అయితే ఎటువంటి కారణం లేకుండా కళ్ళు ఎందుకు నీళ్ళు కారుతున్నాయని ఎప్పుడైనా ఆలోచించారా? కళ్ళు తరచుగా నీరు కారడం అనేక వ్యాధుల లక్షణం. కొన్నిసార్లు ఈ వ్యాధి తీవ్రంగా ఉండవచ్చు. ఎవరైనా కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌తో ఎక్కువ సమయం గడుపుతుంటే అప్పుడు కళ్ళు పొడిబారే సమస్య ఏర్పడవచ్చు. దీంతో కళ్ళు పొడిబారి తరచుగా కంటి నుంచి నీరు కారుతుంది. ఈ సమస్య కాకుండా కళ్ళ నుంచి నీరు కారుతుంటే మాత్రం వెంటనే జాగ్రత్త పడాలి.. కళ్ళ నుంచి తరచుగా నీరు కారడం ఏ వ్యాధి లక్షణం? అనేది సీనియర్ కంటి సర్జన్ చెప్పారు. తరచుగా ఎవరి కళ్ళ నుంచి అయినా ఎటువంటి కారణం లేకుండానే నీళ్ళు కారుతుంటే అది తీవ్రమైన కంటి వ్యాధి లక్షణం కావచ్చు. అదే సమయంలో కళ్ళు పొడిబారడం లేదా దుమ్ము, వెంట్రుకలు ప్రవేశించడం వల్ల కూడా ఇలా జరగవచ్చు. కొన్నిసార్లు దుమ్ము కణాలు కళ్ళలో దురద లేదా అసౌకర్యాన్ని కలిగించని ప్రదేశంలో చేరుకుంటాయి. అప్పుడు వాటిని తొలగించడానికి కంటి వ్యవస్థ నీటి సహాయం తీసుకుంటుంది. అంతేకాదు కళ్ళ నుంచి నీరు పదే పదే బయటకు వస్తున్నాయంటే.. అనేక వ్యాధుల కారణం కూడా కావొచ్చు. వీవీ+ హాస్పిటల్ సీనియర్ కంటి సర్జన్ డాక్టర్ నరేంద్ర కుమార్ ఈ విషయంపై మాట్లాడుతూ ఎటువంటి కారణం లేకుండా కళ్ళ నుంచి నీరు కారడం కన్నీటి గ్రంథి సమస్యల లక్షణం అని చెప్పారు. కన్నీటి వాహికలో ఏదైనా అడ్డంకి ఉంటే,.. కళ్ళ నుంచి పదే పదే నీరు కారుతుంది. దీనితో పాటు కనురెప్పలలో ఏదైనా సమస్య ఉన్నా కళ్ళ నుంచి నీరు కారుతుంది. కనురెప్పలు బయటికి లేదా లోపలికి తిరగడం వల్ల కూడా ఇది జరుగుతుంది. దీనితో పాటు బెల్ పాల్సీ కారణంగా కూడా జరుగుతుంది. బెల్ పాల్సీ ఒక నాడీ సంబంధిత రుగ్మత. దీనిలో ముఖ కండరాలు ప్రభావితమవుతాయి. దీని కారణంగా కళ్ళు మూసుకోవడం లేదా కనురెప్పలు సరిగ్గా మూయకపోవడం వంటి సమస్యలు కలగవచ్చు. ఈ కారణంగా కళ్ళ నుంచి పదే పదే నీరు కారతాయి. కళ్ళ నుంచి తరచుగా నీరు కారుతుంటే.. వెంటనే వైద్యుడిని సంప్రదించి చెక్ చేయించుకోవాలని డాక్టర్ నరేంద్ర కుమార్ అంటున్నారు. నిర్లక్షం చేయడం. ఇంటి చిట్కాలను పాటించడం కళ్ళకు హానికరం కావచ్చు. డాక్టర్ మిమ్మల్ని పరీక్షించి, తరచుగా కళ్ళు నీరు కారడానికి నిజమైన కారణాన్ని కనుగొని ఆపై మీకు చికిత్స చేస్తారు. నిర్లక్ష్యం సమస్యను తీవ్రతరం చేస్తుంది. దృష్టికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. కనుక అకారణంగా పదే పదే కంటి నుంచి నీరు వస్తుంటే నిర్లక్ష్యం వద్దని హెచ్చరిస్తున్నారు.



# జనజాతీయ గౌరవదివాస్








తొలిఅడుగు, రంపచోడవరం, జూన్ 20 : రంపచోడవరం మండలం ముసురుమిల్లి పంచాయతీ సర్పంచ్ కోసు రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమంలో పాల్గోన్న ఎంపీటీసీ సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ద్వారా పి.ఎం ఉజ్వల్ పథకం,ఆయుష్మాన్ భారత్ కార్డ్స్,పి.ఎం అవస్ ద్వారా కొత్త ఇల్లు మంజూరు కోసం తెలిపారు,ముసురుమిల్లి ప్రాజెక్ట్ ద్వారా ఆర్%ఆ%ఆర్ ఇళ్ళు నిర్మించారని ప్రస్తుతం వాటి పరిస్థితి స్లాబ్ లీకేజీ స్థితిలో ఉన్నాయి వాటికి నిధుల కోసం ఉన్నత అధికారులు దృష్టిలో పెట్టమని,బోర్నగూడెం గ్రామాన్ని గతంలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామంగా గుర్తింపు చేసారని జాబితాలో ఎక్కువగా 300 యూనిట్ల కరెంట్ బిల్లు, ఎక్కువ భూమి చూపబడుతుందని దాని వీలైనంత త్వరగా క్లియర్ చేసేలా చూడాలని తెలియజేసారు ఈకార్యక్రమంలో చార్జ ఎంపీడీఓ జయంతి, ఎటీడబ్ల్యూవో రామతులసి,ఎలక్షన్ డిప్యూటీ తాహసీల్దార్ సత్యనారాయణ,ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,వార్డ్ మెంబెర్ రామలక్ష్మి, పిసా ఉప అధ్యక్షులు,పిసా కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, ఎన్ ఆర్ ఈజీఎస్ ,హౌసింగ్ ఏఈ , లైన్ ఇన్స్పెక్టర్, సచివాలయ సిబ్బంది, అంగన్ వాడీ టీచర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చీటికి మాటికి కోపం వస్తుందా..



తొలిఅడుగు, కోపం రావడం అనేది సహజం. చాలా మందికి కోపం అనేది వస్తుంటుంది. కానీ కొంత మందికి మాత్రం ఊరికూరికే, చీటికి మాటికి కోపం వస్తుంది. అయితే ఇలా పదే పదే కోపం రావడం ఆరోగ్యానికి మంచిది కాదు అంటున్నారు నిపుణులు.తరచూ కోపం తెచ్చుకోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముడుతాయంట. అంతే కాకుండా కోపం కొన్ని సార్లు ప్రాణాలను కూడా తీసే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. అయితే తాజాగా కొలంబియా యూనివర్సిటీ ఇర్వింగ్ మెడికల్ సెంటర్, యేల్ స్కూల్ ఆఫ్ మెడిసిన్, న్యూయార్క్ లోని సెయింట్ జాన్స్ యూనివర్సిటీ, మరికొన్ని ఇతర సంస్థలతో కలిసి చేసిన ఓ అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెల్లడి అయ్యాయంట. పదే పదే కోపం రావడం గుండెపోటుకు కారణం అవుతుందని, ఒక్కోసారి చనిపోయే ఛాన్స్ కూడా ఉందని తేలిందంట. వారు బాధ, ఆందోళన, ఒత్తిడి, కోపంతో ఉన్న 280 మంది సభ్యులను పరిశోధన చేయగా, వారిలో కోపంతో ఉన్న గ్రూప్ సభ్యుల రక్త నాళాలు విస్తరించే సామర్థ్యం చాలా తగ్గిందని, కొన్ని నిమిషాల పాటు కోపంగా ఉండటం వలన గుండెపోటు పెరుగుతుందని అలాగే భావోద్వేగాలు గుండెను ప్రభావితం చేస్తున్నట్లు వారు తెలుసుకున్నారు. అతిగా కోపం తెచ్చుకోవడం వలన గుండెపోటు వస్తుందని, మరీ ముఖ్యంగా ఆరోగ్యం సరిగా లేని వారిలో తీవ్రమైన భావోద్వేగాలు మరిన్ని గుండె సమస్యలకు కారణం ఛాన్స్ ఉందని పరిశోధకులు తెలిపారు. ఈ సమస్య ఒక వేళ ఎక్కువైతే మనిషి ప్రాణాలు కోల్పోయే ఛాన్స్ కూడా ఉదంటున్నారు నిపుణులు.


# ఒలిచిన వెల్లుల్లిని ఫ్రిజ్‌లో పెడుతున్నారా..



తొలిఅడుగు, :వంటలకు రుచి రావాలంటే అందులో కావలసిన అన్ని ఇంగ్రీడియన్స్ వేయాల్సిందే. ఇక భారతీయ వంటకాల్లో రుచికోసం ఉల్లితో పాటు వెల్లుల్లిని కూడా తెగ వాడేస్తూ ఉంటారు.వీటిని వేయడం ద్వారా వంటల రుచి అద్భుతంగా ఉంటుంది. అంతేకాదు ఆయుర్వేదంలో వెల్లుల్లిని అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగిస్తారు. రుచి, ఆరోగ్యం దృష్ట్యా ప్రతి ఇంట్లోనూ వెల్లుల్లిని వాడుతుంటారు. అయితే వెల్లుల్లి పొట్టు తీయడానికి ఎక్కువ సమయం పడుతుంది. అయితే చాలామంది వారు ఖాళీగా ఉన్న సమయంలో వెల్లుల్లిని శుభ్రం చేసి వాటిని రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. కానీ వెల్లుల్లిని నిల్వ చేయడానికి ఇది సరైన మార్గం కాదంటున్నారు పోషకాహార నిపుణులు. ఒలిచిన వెల్లుల్లిని రిఫ్రిజిరేటర్‌లో ఉంచడం వల్ల ఫంగస్, అచ్చు పేరుకుపోవచ్చని చెబుతున్నారు. అలాంటి వాటిని తినడం ద్వారా అనారోగ్యం పాలవుతారు చెబుతున్నారు. మీరు కూడా తొక్క తీసిన వెల్లుల్లిని తరచుగా ఫ్రిజ్‌లో ఉంచితే, దాని వల్ల ఏమి జరుగుతుందో తెలుసుకోండి.

రిఫ్రిజిరేటర్‌లో వెల్లుల్లిని నిల్వ చేయడానికి ఒక మార్గం కూడా ఉంది. మీరు గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయకపోతే, అది త్వరగా చెడిపోయే అవకాశం పెరుగుతుంది. కొన్నిసార్లు రిఫ్రిజిరేటర్‌లో తేమ పెరుగుతుంది. దీనిద్వారా వెల్లుల్లికి అచ్చు, ఫంగస్ పెరిగేందుకు అవకాశాలు ఎక్కువని చెబుతారు. మనం రిఫ్రిజిరేటర్ డోర్‌ను పదే పదే తెరిచి మూసేస్తూ ఉంటాం. అలాంటప్పుడు లోపల ఉష్ణోగ్రతలో హెచ్చుతగ్గులు వస్తాయి. దీంతో వెల్లుల్లిలో శిలీంధ్రాలు పెరిగే అవకాశం పెరుగుతుంది. మీరు వెల్లుల్లిని శుభ్రంగా ఒలిచినా, మీరు దానిని శుభ్రంగా లేని లేదా ఇప్పటికే ఏదైనా ఉంచిన కంటైనర్‌లో నిల్వ చేసినట్లయితే ఫంగస్ వచ్చే అవకాశాలు ఎక్కువ అంటున్నారు. వెల్లుల్లి ఒలిచిన తర్వాత, దానిలోని ఆక్సీకరణ ప్రక్రియ వేగవంతం అవుతుంది. దీని వల్ల ఒలిచిన వెల్లుల్లి క్రమంగా నల్లగా మారి కొద్ది రోజుల్లోనే పాడైపోతుంది. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం ఎల్లప్పుడూ తాజా, ఒలిచిన వెల్లుల్లిని మాత్రమే ఉపయోగించాలి.

# మెగా ఫోన్ పట్టనున్న చందమామ?



తొలిఅడుగు, నటి కాజల్ అగర్వాల్ మెగా ఫోన్ పట్టనున్నారు. కెరీర్ పీక్స్ ఉన్నప్పుడే తన చిరకాల మిత్రుడు గౌతమ్ కిచ్లుని పెళ్లాడేసి, వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన ఈ అందాల చందమామ.. 'భగవంత్ కేసరి'తో సెకండ్ ఇన్నింగ్స్ మొదలపెట్టారు. ఆ సినిమా ఘన విజయం సాధించినా ఆ క్రెడిట్ అంతా బాలకృష్ణ, అనిల్ రావిపూడిల ఖాతాలో పడిపోవడంతో కాజల్‌కి మాత్రం ఆ స్థాయి అవకాశం మళ్లీ రాలేదు. ఈ నెలలోనే ఆమె పార్వతీదేవి పాత్రలో నటించిన 'కన్నప్ప' చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే రెండు దశాబ్దాల తన అనుభవాన్నంతా క్రోడీకరించి, ఓ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించేందుకు కాజల్ సిద్ధమయ్యారని బీటౌన్ టాక్. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికార ప్రకటన విడుదల కానుంది.

# మజిలీ దర్శకుడితో 25వ సినిమా?



తొలిఅడుగు, అక్కినేని నాగచైతన్య 25వ చిత్రానికి రంగం సిద్ధమవుతున్నది. ప్రస్తుతం ఆయన కార్తీక్ దండు దర్శకత్వంలో తన 24వ సినిమాను చేస్తున్నారు. ఈ చిత్రం నిర్మాణ దశలో ఉంది. ఈ సినిమా తర్వాత శివ నిర్వాణ దర్శకత్వంలో నాగచైతన్య తన 25వ సినిమా చేయనున్నారు. ఇప్పటికే శివ నిర్వాణ చెప్పిన కథక చైతూ ఓకే చెప్పేశారు. మైత్రీ మూవీమేకర్స్ ఈ సినిమాను నిర్మించనున్నది. నాగచైతన్య, శివ నిర్వాణ కాంబినేషన్‌లో వచ్చిన 'మజిలీ' చిత్రం విమర్శకుల ప్రశంసలందుకోవడంతోపాటు వాణిజ్యపరంగా కూడా మంచి విజయాన్ని సాధించింది. వీరిద్దరు రెండోసారి కలిసి పనిచేస్తున్న ఈ చిత్రం 'మజిలీ'ని మించిన ఎమోషన్స్‌తో సాగుతుందని సమాచారం. ప్రస్తుతం శివ నిర్వాణ డైలాగ్ వెర్షన్‌ని సిద్ధం చేసుకునే పనిలో ఉన్నారు. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా

# 50కోట్లతో వారణాసి సెట్



మనగళం : రాజమౌళి సినిమా అంటేనే భారీతనానికి చిరునామా. గ్రాండ్ విజువల్స్..అందుకోసం రూపొందించే సెట్స్ విషయంలో ఆయనెప్పుడూ కాంప్రమైజ్ కారు. తాజా సమాచారం ప్రకారం మహేష్‌బాబుతో రాజమౌళి రూపొందిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ మూవీ కోసం భారీ స్థాయిలో సెట్స్‌ను తీర్చిదిద్దుతున్నారట. ఆర్ఆర్ఆర్, బాహుబలి సినిమాల్లో వెండితెరపై సరికొత్త ప్రపంచాల్ని ఆవిష్కరించిన రాజమౌళి తన తాజా సినిమా కోసం దేశంలోనే అత్యంత ఖరీదైన సెట్స్‌ను వేయిస్తున్నట్లు తెలుస్తున్నది. వివరాల్లోకి వెళితే..రాజమౌళి, మహేష్‌బాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా ఇప్పటికే మూడు షెడ్యూల్స్‌ను పూర్తి చేసుకుంది. తాజాగా కొత్త షెడ్యూల్‌కు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో దాదాపు 50కోట్ల భారీ వ్యయంతో వారణాసి సెట్‌కు రూపకల్పన చేస్తున్నారని తెలిసింది. ఇక్కడ సినిమాకు సంబంధించిన కీలక ఘట్టాలను తెరకెక్కిస్తారని సమాచారం. యస్‌యస్ఎంబీ29 వర్కింగ్ టైటిల్‌తో రూపొందిస్తున్న ఈ చిత్రానికి కె.ఎల్.నారాయణ నిర్మాత.

# 'విరాటపాలెం: మీనా రిపోర్టింగ్' అద్భుత విజయం సాధిస్తుంది

తొలిఅడుగు, : థ్రిల్లింగ్ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన దర్శకుడు కృష్ణ పోలూరు, ఇప్పుడు 'విరాటపాలెం: మీనా రిపోర్టింగ్' అనే మరో ఉత్కంఠభరితమైన సూపర్ నేచురల్ థ్రిల్లర్ వెబ్ సిరీస్‌తో మన ముందుకు వస్తున్నారు. అభిజ్ఞా వూతలూరు, చరణ్ లక్కరాజు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్, జూన్ 27న 5లో ప్రత్యేకంగా ప్రసారం కానుంది. ఈ సందర్భంగా, గురువారం నాడు జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ప్రముఖ నటుడు నవీన్ చంద్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నవీన్ చంద్ర మాట్లాడుతూ విరాటపాలెం: మీనా రిపోర్టింగ్ పోస్టర్ నాకు చాలా నచ్చింది. అభిజ్ఞ పోలీస్ ఆఫీసర్‌గా చాలా చక్కగా కనిపించారు. 'రెక్కీ' నాకు ఎంతో ఇష్టమైన సిరీస్, అదే దర్శకుడు మళ్లీ ఈ సిరీస్‌తో వస్తున్నారు. అభిజ్ఞ, చరణ్ అద్భుతంగా నటించారనిపిస్తోంది. చాయ్ బిస్కెట్ నుంచీ అభిజ్ఞ నాకు తెలుసు, ఆమె అద్భుతమైన నటి. దివ్య వంటి రచయితలకు మంచి గుర్తింపు రావాలి. ఈ సిరీస్‌లో నాకు కూడా అవకాశం ఇస్తే బాగుండేది. ఈ సిరీస్ అద్భుతమైన విజయం సాధిస్తుంది. ఈ ట్రైలర్‌లో ఆసక్తికరమైన ఇన్వెస్టిగేషన్‌తో పాటు మూఢ నమ్మకాల కాన్సెప్ట్‌ను కూడా స్పృశించినట్లు కనిపిస్తోంది. జూన్ 27న 5లోకి వస్తున్న ఈ సిరీస్‌కు మంచి విజయం రావాలని కోరుకుంటున్నట్లు నవీన్ తెలిపాడు.

